ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



బుధవారం 27 మార్చి ,2024,పేజీలు 08


### వరిధాన్యం కొనుగోలు కొరకు

## కార్యచరణ రూపొందించాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**మంచిర్యాల ప్రతినిధి,మార్చి26, సూర్య మేజర్ న్యూస్ :**

రైతు సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని, ఏప్రిల్ మొదటి




వారంలో కొనుగోలు ప్రక్రియ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పౌర సరఫరాలు, మార్కెటింగ్ శాఖల అధికారులతో వరిధాన్యం కొనుగోలు, త్రాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో




వరిధాన్యం కొనుగోలకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, వేసవి అయినందున నీడ, త్రాగునీరు ఇతర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అవసరమైన శిక్షణ అందించాలని, నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.


తరువాయి 3లో


### పోలింగ్ సిబ్బంది మొదటి దశ

## రాండమైజేషన్ కు ఏర్పాట్లు

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 26 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికలు-2024 లో భాగంగా జిల్లాలో పోలింగ్ సిబ్బంది మొదటి దశ రాండమైజేషన్ ప్రక్రియ కొరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.



మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సిర్పూర్, ఆసిఫాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు దీపక్ తివారి, దాసరి వేణు లతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ నోడల్ అధికారి (మ్యాన్ పవర్) అశోక్, తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేస్ పాండేతో కలిసి రాండమైసేషన్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ లో సిబ్బందికి కేటాయించిన మొదటి దశలో 3 వేల 973 మందిని రాండమైజేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగులకు ఎస్.ఎం ఎస్.తో పాటు సంబంధిత ప్రతిని అందించడం జరుగుతుందని, ఉద్యోగులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు శిక్షణ అందించడం జరుగుతుందని, పోస్టల్ బ్యాలెట్ ఫారాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగులకు కేటాయించిన విధులలో సవరణల కొరకు జిల్లా ఎన్నికల అధికారికి దరఖాస్తు రూపంలో అందజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్ రాజు, నేషనల్ ఇన్ఫర్మేషన్ సిబ్బంది డి. శ్రీకాంత్, రాజ్ కుమార్, లక్ష్మణ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి నేటి నుండి శిక్షణ తరగతులు నిర్వహించాలి - కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ ప్రతినిధి మార్చి 26, సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి నేటినుండి శిక్షణ తరగతులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల సిబ్బందికి విధులు, శిక్షణల పై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రాండమైజేషన్ పద్ధతి ద్వారా ఎంపిక చేసిన సిబ్బందికి ఎన్నికల విధులపై శిక్షణలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఇందులో భాగంగా ఏ.ఎల్.ఎం.టీ (అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లకు)బుధవారం ఉదయం పది గం.ల నుంచి కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు.పీ.వోలు (ప్రిసైడింగ్ ఆఫీసర్స్),ఏ.పీ.వో లకు (అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్) ఏప్రిల్ 1, 2 వ తేదీల్లో ఖానాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ అధికారులకు ఖానాపూర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో,నిర్మల్ అసెంబ్లీ సెగ్మెంట్ వారికి సెయింట్ థామస్ పాఠశాలలో,ముధోల్ అసెంబ్లీ సెగ్మెంట్ వారికి ట్రిపుల్ ఐటీ బాసరలో శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు.ఎన్నికల విధులలో పాల్గొనే అధికారులు శిక్షణా సమావేశాలకు విధిగా హాజరుకావాలని సూచించారు. హాజరుకాని అధికారులపై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, శిక్షణల నోడల్ అధికారి, డీ.ఈ.వో రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్,ఈ.డీ.ఎం నదీమ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





### పార్లమెంటు ఎన్నికల నిర్వహణ పోలింగ్ సిబ్బంది

## మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**- జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

**ఆదిలాబాదు బ్యూరో,మార్చి26,సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం పోలింగ్ సిబ్బందికి మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా పాలనాధికారి రాజర్షి షా పూర్తి చేశారు.




తరువాయి 3లో

సూర్య www.suryaa.com
బుధవారం 27 మార్చి 2024

## సాముహిక వివాహా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఇంద్రవెల్లి ,మార్చ్ 26 సూర్య మేజర్ న్యూస్ :**

సాముహిక వివాహాలతో ఆర్థిక రుణా భారాన్ని తగ్గించుకోవచ్చు అన్ని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఇంద్రవెల్లి మండలంలోని దస్నాపూర్ గ్రామంలోని అంద్ గూడలో జరిగిన ఎనిమిది సాముహిక వివాహాలలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫులాజి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి, కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఆర్థిక ఇబ్బందులలో ఉన్న కుటుంబానికి రుణ భారాన్ని తగ్గించడానికి సాముహిక వివాహాలు జరపడం అనేది ఒక మంచి పరిష్కారంగా ఉంటుందని,సాముహిక వివాహాలు జరపడం గొప్ప సంప్రదాయామని అన్నారు. ప్రతి ఏడాది సాముహిక వివాహాలు జర్పిస్తు రావటం గొప్ప విషయం అన్నారు. ఎలక్షన్ కోడ్ అనంతరం ప్రభుత్వ పరంగా కళ్యాణ లక్ష్మి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**మురాడి పనుల పరిశీలన..**

ఆదివాసిల ఆరాధ్య దైవం కేస్లాపూర్ గ్రామంలో కొలువుదీరిన నాగోభా ఆలయ మురాడి పనులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పరిశీలించారు.

## ప్లాస్టిక్ వాడితే జరిమానా తప్పదు



**శ్రీరాంపూర్, మార్చ్ 26, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మున్సిపల్ కమీషనర్ చిట్యాల సతీష్ ఆదేశాల మేరకు మంగళవారం నస్పూర్ మున్సిపల్ పరిధిలో గల నస్పూర్, సి.సి.సి కార్నర్, శ్రీరాంపూర్ ఏరియాలో గల వివిధ కిరాణా దుకాణాల పై సింగిల్ యూస్ ప్లాస్టిక్ రైడ్ నిర్వహించగా ప్లాస్టిక్ వాడుతున్న ఒక సూపర్ మార్కెట్ కు రూ 1000 జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా నస్పూర్ మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాను సారం ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్(అమెండ్మెంట్) రూల్స్ %--% 2016 అనుసరించి 120 మైక్రాన్ ల కంటే తక్కువ మందము గల ప్లాస్టిక్ సంచులను, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకమును నిషేధించబడినది అని తెలియజేశారు. నస్పూర్ పట్టణ ప్రజలకు, వివిధ వ్యాపార యజమానులు 120 మైక్రాన్ ల కంటే తక్కువ మందము గల ప్లాస్టిక్ సంచులను, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను ఎవరు వాడకూడదు అని, వాడినచో వారి పై చట్ట ప్రకారం చర్య తీసుకోబడునని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ నరసింహులు, జూ.అసిస్టెంట్ పి పవన్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రశాంత్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాగులో పడి ఒక వ్యక్తి మృతి

**నేరడిగొండ మార్చ్ 26,సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని వాగ్దారి గ్రామంలో స్నానం చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడి వ్యక్తి మృతి, వివరాల ప్రకారం గంగాపూర్ గ్రామం నార్నూర్ మండలం అదిలాబాద్ జిల్లాకు చెందిన పాటిల్ భరత్ కూలి పనుల కోసం నేరడిగొండ మండలంలోని వాగ్దారి గ్రామానికి వచ్చాడు హోలీ పండుగ సందర్భంగా పండుగ అయిన తరువాత స్నానం చేయడానికి వెళ్లి వాగులో పడి మృతి చెందాడు అటువైపు వెళుతున్న వారు చూసి వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వెళ్లి చూడగా పాటిల్ భరత్ మృతి చెందినట్లు గుర్తించి బోథ్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలిచ్చినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నేరడిగొండ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి

**- ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ కుడ్మేత విశ్వనాథ రావు**



**జైనూర్ ,మార్చ్ 26 సూర్య మేజర్ న్యూస్**

బూత్ స్థాయి ఏజెంట్లు పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి కుడ్మేత విశ్వనాథ్ రావు అన్నారు.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కొమరం భీం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు ఆదేశాల మేరకు జైనూర్ మండల కేంద్రంలోని పారా మరియు పోలాస గ్రామంలో ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ కుడ్మేత విశ్వనాథ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పోలింగ్ బూత్ స్థాయి ఏజెంట్లకు నూతన ఓటర్ జాబితా అందజేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రజలు తీసుకోవాలని వెళ్లాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న మహిళలకు ఉచిత ఆర్టీసీ సౌకర్యం, గృహ జ్యోతి 200 యూనిట్ కరెంట్ ఉచితం, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్, ఇందిరమ్మ ఇల్లు, చేయూత లాంటి పథకాల గురించి ప్రజల్లో తీసుకొని వెళ్లి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెందోర్ ప్రకాష్, మాజీ ఎంపిటిసి రమేష్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు సుద్దాల ఆనంద్, బూత్ స్థాయి అధ్యక్షులు మాడవి కృష్ణ,మర్సుకోలా దేవు రావు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఓ డ్రామా కంపెనీ

**- బిఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**

**మంచిర్యాల టౌన్,మార్చి 26,సూర్య మేజర్ న్యూస్:**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాల లోని డిగ్రీ,పిజి కళాశాల మైదానం మార్నింగ్ వాక్ చేపట్టి వాకర్స్ను,మంచిర్యాల ముక్కరం,ఓవర్ బ్రిడ్జి,మార్కెట్ చౌరస్తాలో పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్,మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ ప్రజల సేవకుడిగా మీ ముందుకు వస్తున్నా ఆశీర్వదించండి,కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికలు వస్తున్నాయి వలస నాయకులు,వీకెండ్ వీరులు,వారి ఆస్తుల కోసం,పరిశ్రమల రక్షణ కోసం వస్తున్నారు.గ్రూప్ రాజకీయాలు ప్రోత్సహించడంలో వారు దిట్ట.నేను సాదాసీదా మనిషిని,ప్రజల మధ్యలో ఉన్న నాయకున్ని,పిలిస్తే పలికే నాయకున్ని,ప్రజల కోసం పనిచేసే నాయకున్ని,నేను 26 సంవత్సరాలు సింగరేణి కార్మికుడిగా,సింగరేణి నాయకుడిగా పనిచేశాను తప్పించుకుని తిరిగే నాయకుడిని కాదు,ఒళ్ళు వంచే నాయకుడినని ఎప్పుడు ప్రజల మధ్య ఉండే నాయకుని 30 సంవత్సరాల ఎలాంటి మచ్చలేని ప్రజానాయకంగా ప్రజల మధ్య ఉన్న నాయకున్ని అన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పార్టీకి పట్టం కట్టి కాంగ్రెస్ కి గట్టి గుణపాఠం చెప్పాలని ప్రజలకు కోరారు.





## వరిధాన్యం కొనుగోలు కొరకు

# కార్యచరణ రూపొందించాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**( మొదటి పేజీ తరువాయి )**

రైతులు కల్లాలలో ధాన్యాన్ని ఆరబెట్టి తప్ప, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనల ప్రకారం తేమ శాతాన్ని పరిశీలించుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా వ్యవసాయ, వ్యవసాయ విస్తరణాధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గత ఖరీఫ్కు సంబంధించిన సి. ఎం. ఆర్. ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. వేసవికాలం అయినందున ప్రజలకు నీటి ఎద్దడి సమస్య లేకుండా త్రాగునీటి సరఫరాకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలోని అన్ని ప్రాంతాలకు త్రాగునీరు అందించేలా కార్యచరణ రూపొందించుకొని ప్రణాళికబద్ధంగా పనులు చేపట్టాలని, నీటి సరఫరాకు అవకాశం లేని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.




జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాలు, మార్కెటింగ్ శాఖల సమన్వయంతో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ ఇతర ఏర్పాట్లు కల్పించడం జరుగుతుందని తెలిపారు. వరిధాన్యం కొనుగోలు కొరకు అవసరమైన గన్నీ సంచులు సమకూర్చడంతో పాటు టార్పాలిన్లను అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతుల సంబంధిత పూర్తి వివరాలను ట్యాబ్లలో నమోదు చేసి త్వరితగతిన విక్రయ సంబంధిత నగదు వారి ఖాతాలలో జమ అయ్యేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ధాన్యం అక్రమ రవాణా జరుగకుండా చెకోపోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా జిల్లా వ్యాప్తంగా త్రాగునీటి సరఫరా కొరకు మిషన్ భగీరథ, గ్రామీణ నీటిసరఫరా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్, జిల్లా మేనేజర్ గోపాల్, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల నిర్వహణ పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**- జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

**( మొదటి పేజీ తరువాయి )**

జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు(పీ.ఓ), సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఏ.పీ.ఓ)లను, ఇతర పోలింగ్ అధికారులు (ఓ.పీ.ఓ)లను ర్యాండమైజెషన్ ద్వారా కేటాయించారు. జిల్లా పరిధిలోని రెండు సెగ్మెంట్లకు గాను మొత్తం 4385 మంది పోలింగ్ సిబ్బందిని నియమిస్తూ ర్యాండమైజేషన్ జరిపారు. వీరిలో పీ.ఓ లు, ఎపి ఓ లు 2240 మంది ఉండగా, ఓ.పీ.ఓ లు 2145 మంది ఉన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ విధుల కోసం నియమించబడిన సిబ్బందికి తక్షణమే ఉత్తర్వులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. శిక్షణ లో భాగంగా ఫారం 12 కౌంటర్ ను ఏర్పాటు చేయాలని అన్నారు . అదిలాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇచ్చోడ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎన్నికల డ్యూటీలో ఉన్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకొనుటకు గాను డ్యూటీలో ఉన్న ఉద్యోగుల కోసం పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మాస్టర్ ట్రైనర్ల చే పోలింగ్ నిర్వహణ పై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని పోలింగ్ విధుల కోసం నియమించబడిన సిబ్బందికి తక్షణమే ఉత్తర్వులతో పాటు ఫామ్ 12 ను కూడా అందించాలని అధికారులను ఆదేశించారు.శిక్షణలో ప్రొజెక్టర్, ఈవిఎం. లు తప్పనిసరిగా వుండాలని సూచించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్, ఆర్డీఓ, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.




# రైతు కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి

**- రైతు రాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు బోర్రన్న**



**తలమడుగు,మార్చి26,సూర్య మేజర్ న్యూస్ :**

తలమడుగు మండలములోని బరంపూర్ గ్రామానికి చెందిన కాకర్ల ఆశన్న అనేరైతు గత వారం రోజుల క్రితం 19న పురుగుల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని మంగళవారం రైతు ఆత్మహత్యల నివారణ కమిటి , రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్నతో పాటు గ్రామ మాజీ ఉపసర్పంచ్ నారాయణ రెడ్డితో కలిసి రైతు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని కలిసి తాను సాగుచేస్తున్న స్వంత వ్యవసాయ భూమి 5.28 ఎకరాలను ,3 ఎకరాలను కౌలుకి తీసుకొని సాగుచేస్తున్న సందర్భంలో వ్యవసాయానికి చేసిన అప్పులు ,పంట పెట్టుబడులు ,దిగుబడులకి గల కారణాలను అడిగి వాటి వివరాలను నమోదు చేసుకోవడం జరిగింది. వాస్తవంగా గత రెండు మూడు సంవత్సరాల నుండి అతివృష్టి, అనావృష్టి ఉండడంతో తాను ఆశినంత పంట దిగుబడి రాక పోవడముతో మానసికంగా కృంగిపోయి పంటకు పెట్టిన పెట్టుబడులు రాలేవని,తీసుకొచ్చిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనోవేదనకు గురై తాను పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు . ఈ కుటుంబానికి రైతుభీమా తో పాటు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 194 జిఓ. ప్రకారంగా ఆరు లక్షల రూపాయల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కుటుంబ యజమానురాలికి నెలకు 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, వీరి పిల్లలకు ఉన్నతమైన విద్య, వైద్య ఉపాధి అవకాశాలు ఇతర సదుపాయాలు అందించాలని, వ్యవసాయ రంగంలో అతి తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని ఇచ్చే విదంగా మరియు చిరు దాన్యలను పండించే విదంగా కృషి చేయాలనీ మరియు ప్రతి కి నెలసరి ఆదాయం 15000 రూపాయలు ఆదాయం వచ్చే విదంగా ఆకు కూరగాయల ఇతర పంటల సాగును ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము..ఇందులో పాల్గొన్న రైతులు నారాయణ రెడ్డి, అభిలాష్ రెడ్డి, ప్రతాప్,అశోక్, అఖిల్ తదితరులున్నారు.

# పారిశుద్ధ్య పనులను త్వరితగతిన చేపట్టాలి

## -గ్రామపంచాయతీ ఇంచార్జ్ సెక్రెటరీ వినతి

**ముధోల్:26మార్చ్,సూర్య, మేజర్ న్యూస్**

పాశుద్ధ్య పనులను త్వరితగతిన చేపట్టాలని ముధోల్ యువకులు మంగళవారం గ్రామపంచాయతీ ఇన్చార్జి సెక్రటరీ అనూష కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టక కాలనీలో ఎక్కడికి అక్కడ చెత్త పేరుకుపోతుందన్నారు .చెత్త సేకరణ చేసే గ్రామపంచాయతీ వాహనం ఆయా కాలనీలో రాకపోవడంతో చెత్తకుప్పలు ఎక్కడికక్కడే దర్శనమిస్తున్నాయన్నారు. ప్రతిరోజు చెత్త నిర్వహణ చేపట్టి గ్రామంలో డ్రైనేజీ పూడికలు చేపట్టి ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పేర్కొన్నారు. ముధోల్ లోని ఉన్న మినీ ట్యాంకర్లను శుభ్రం చేయాలని వారు వినతిపత్రంలో తెలిపారు. దీంతో స్పందించిన గ్రామపంచాయతీ ఇన్చార్జి సెక్రెటరీ సమస్యలను త్వరీతగతిన సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో భాస్కరోళ్ల లవణ్, గోసుల రాజు, అగ్గోళ్ల మల్లేష్ తదితరులున్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం 27 మార్చి 29,2024

# మొక్కజొన్న ను ప్రభుత్వం కొనుగోలు చేయాలి



**ముధోల్,26మార్చ్,సూర్య, మేజర్ న్యూస్**

ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని ముధోల్ ఎంపిటిసి దేవోజి భూమేష్ అన్నారు. మండలం కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు అధిక మొత్తంలో మొక్కజొన్న పంటల్ ను వేసుకున్నారు. ప్రభుత్వం రైతులకు మద్దతు ధరను ప్రకటించి మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేయాలన్నారు.ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. మొక్కజొన్న పంటను దళారుల అమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. అనంతరం రైతుల మొక్కజొన్న కల్లాల వద్దకు వెళ్లి పంటలను పరిశీలించారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక



**ముధోల్,26మార్చ్,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టీజేఏసీ నూతన కార్యవర్గాన్ని టీజేఏసీ గౌరవాధ్యక్షులు రోళ్ల రమేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా సోన్ కాంబ్లీ దిగంబర్,ఉపాధ్యక్షులుగా బందారి సాయినాథ్,కార్యదర్శిగా సందూరి యాదవ్,సహ కార్యదర్శిగా తాటివార్ దశరథ్,కోశాధికారిగా తోడ్కార్ గోవింద్ పటేల్,సలహాదారులుగా వరగంటి ప్రకాష్, గుంజల నారాయణ, సభ్యులుగా ఉమాకాంత్, శంకర్, ప్రవీణ్ యాదవ్, పండరి, వీరాచా రి,భోజన్న, గంగాధర్,సాయినాథ్, కే .గంగాధర్, కే నారాయణ,ఎస్ గంగాధర్, లింగన్న,జే.గంగాధర్, సాయినాథ్,దినేష్, మణికంఠ లక్ష్మణ్ సాయన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఉద్యమకారుల ఫోరమ్ అధ్యక్షు లు పండిత్ రావు పటేల్,ఉద్యమ చరిత్ర రచయితలు సామ జనార్దన్ రెడ్డి, పుండలిక్ రావు,పీసర శ్రీనివాస్ గౌడ్, బస్వరాజ్ సార్,ఆసంవార్ సాయినాథ్,పీ రాములు పాల్గొన్నారు.

## భైంసా డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

**భైంసా,మార్చ్ 25,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలో డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ పండుగను భైంసా పట్టణ వైద్యులు ఘనంగా నిర్వహించుకున్నారు.కార్యక్రమంలో భాగంగా వైద్యులు సహజసిద్ధ రంగులతో కరినొకరు పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.అనంతరం బ్యాండ్ మేళాల మధ్య నృత్యాలు చేస్తూ పండగ వేడుకను ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో భైంసా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏ.దామోదర్ రెడ్డి,డాక్టర్ కుమార్ యాదవ్,డాక్టర్ రామకృష్ణ గౌడ్, డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్,డాక్టర్ విజయ్ ఆనంద్, డాక్టర్ ముత్యం రెడ్డి,డాక్టర్ మహిపాల్,డాక్టర్ నగేష్, డాక్టర్ దుర్గదాస్,కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరి,తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలు, పట్టణాల్లో త్రాగునీటి సరఫరా,ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, సిఎంఆర్ లక్ష్యాల దృష్టి సారించాలి

**- ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారీ**

**ఆదిలాబాదు బ్యూరో,మార్చి26,సూర్య మేజర్ న్యూస్ :**

హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో గ్రామాలు, పట్టణాల్లో త్రాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, సిఎంఆర్ లక్ష్యాలపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారీ.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలో ని పురపాలక సంఘాలు, గ్రామ పంచాయితీల్లో త్రాగు నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి పంట కోతలకు వస్తున్న నేపథ్యంలో జిల్లా





స్థాయిలో వరి కోతలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిననుసరిస్తూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభోత్సవం చేయాలనిఅన్నారు.ప్రతి జిల్లాలో వరికోతల ననుసరించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు షెడ్యూల్ రూపొందించు కోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ తెలిపారు.యాసంగి పంట కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా, టెంట్లు వంటి మౌలిక ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బంది శిక్షణ అందించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో రైస్ మిల్లులకు రవాణా చేసేందుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎక్కడ తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదనే సందేశం రైతుల వద్దకు వెళ్లేలా అవగాహన కల్పించాలని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతంపై విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైస్ మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని తీసుకుని వచ్చే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సిఎంఆర్ రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు.వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు స్థాయిలో త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, త్రాగునీటి పైప్ లైన్ లీకేజీలు అరికట్టాలని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న వరంగల్ ఆర్జెడి

**ముధోల్,26మార్చ్,సూర్య,మేజర్ న్యూస్**

దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని మంగళవారం వరంగల్ ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆర్జెడి కు ఆశీర్వదించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఆయన వెంట మండల విద్యాధికారి జి.మైసాజి, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.



## ముధోల్ ఎమ్మెల్యేతో భైంసా మండల బిజెపి శ్రేణుల సంబరాలు



**భైంసా,మార్చ్ 25,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ నివాసంలో భైంసా మండల బిజెపి శ్రేణులు హెూలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్,బైంసా మండల ప్రధాన కార్యదర్శి బండారి అశోక్,భైంసా మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు బి.రాజేశ్వర్ రావు పటేల్,భైంసా బీజేవైఎం అధ్యక్షులు సుధాకర్,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**కాగజ్ నగర్ టౌన్,మార్చి26,సూర్య మేజర్ న్యూస్**



పట్టణంలోని కిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరంలో 29 మంది హాజరు కాగా వారిలో 15 మందికి శస్త్ర చికిత్స అవసరమని కంటి వైద్య నిపుణులు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆపరేషన్ అవసరం ఉన్నవారు అధైర్య పడవద్దు అని వీరికి లైన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్లు చేపిస్తామని ఈ సందర్భంగా అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు కంటికి ఏ లాంటి సమస్యలు ఉన్న ప్రతి మంగళవారం ఉచిత కంటి శిబిరం నిర్వహిస్తామని దీనిలో తమ సమస్యలను పరిష్కరించుకోగలరని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ వసి,గోపి పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ నేత గుమ్మడి కుమారస్వామి

## నేతకాని కులానికి క్షమాపణ చెప్పాలి

**-నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్.**

**మంచిర్యాల టౌన్,మార్చి 26,సూర్యా మేజర్ న్యూస్ :**



గోదావరిఖని ప్రెస్ మీట్ లో నేతకాని కులంపై అనుచిత వాక్యాలు చేస్తూ అధికార బలుపుతో మా నేతకాని కులాన్ని నీతి జాతి లేని కులం అంటూ పొగరు పట్టిన మాటలు మాట్లాడిన కాంగ్రెస్ నేత గుమ్మడి కుమారస్వామి వాక్యాలను ఖండిస్తున్నామని,మా కులాన్ని అవమానపరిచిన అతనిపై కేసు పెట్టి జైల్లో వేయాలని నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిమ్మిడి గోపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మా కులస్తులు తెలంగాణ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించారని అందుకే అప్పట్లో మా కులానికి కేసీఆర్ ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు ఇచ్చారని అన్నారు.తెలంగాణ ఓయూ జెఏసిగా ముందుండి తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన దుర్గం భాస్కర్ మా కులం వారని మీకు తెలియదా? తెలంగాణ ఉద్యమంలో ఆత్మ బలిదానం చేసుకున్న రామాటేంకి శ్రీకాంత్ మా కులం అని నీకు తెలియదా? రాష్ట్ర రాజధాని వేదికగా ఉద్యమాల్లో పాల్గొన్న దుర్గం సారయ్య,గోగు సుధాకర్,దుర్గం చిన్నయ్య వీళ్ళందర్ది నేతకాని కులం కాదా వీళ్ళందరూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నది మీకు కనబడలేదా? సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్నదని నీకు తెలియదా అని ప్రశ్నించారు. ఓట్లకు మాత్రం మా కులాన్ని ఉపయోగించుకుంటూ పదవులు మాత్రం మీరు అనుభవిస్తున్నారు.ఆర్థికంగా రాజకీయంగా అహంకారంతో మా కులాన్ని వెనక్కి నెట్టివేస్తూ చివరకు మా కులాన్ని అవమానిస్తావా ఖబర్దార్ బిడ్డ గుమ్మడి కుమారస్వామి మా నేతకాని కులానికి బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి లో మీ కాకా కుటుంబాన్ని,మీ వివేకు కుమారుడు వంశి ని చిత్తుగా ఓడిస్తామని అత్యధిక మెజారిటీతో మీ కాంగ్రెస్ ఓడిస్తామని అన్నారు.మీరు మా నేతకాని సమాజానికి క్షమాపణ చెప్పని యెడల నీ ఇంటి ముందు నిన్ను బయటకి ఈడ్చి నిన్ను జైల్లో పెట్టే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## స్వార్ధం తప్ప ప్రజాపలనపై దివాకర్ రావుకు ఎప్పుడు ప్రేమ లేదు

### - కాంగ్రెస్ నాయకులు



**మంచిర్యాల టౌన్,మార్చి 26,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు నివాసంలో మంగళవారం మంచిర్యాల పట్టణ కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పూజారి తిరుపతి,తుమ్మల నరేష్ మాట్లాడుతూ బీఆరెస్ ఎమ్మెల్యే గా పని చేసిన నడిపెల్లి దివాకర్ రావు వైఫల్యాలు,కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సేవలు కాంగ్రెస్ పార్టీ విజయానికి కారణభూతమయ్యాయని అన్నారు.దివాకర్ రావు 20 యేండ్లు ఏమ్మెల్యే పదవి అనుభవించి ప్రజలకు చేసిన సేవలు శూన్యమని విమర్శించారు.స్వార్ధం తప్ప ప్రజాపలనపై దివాకర్ రావు కు ఎప్పుడు ప్రేమ లేదని ధ్వజమెత్తారు.అభివృద్ధి,సంక్షేమంను విస్మరించడం వల్లనే దివాకర్ రావును ప్రజలు చిత్తుగా ఓడించారని గుర్తు చేశారు.ప్రజల కు ప్రేమ పాత్రుడైన ప్రేమ్ సాగర్ రావును ఎమ్మెల్యేగా ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన వందరోజుల్లోనే నియోజవర్గంకు 200 కోట్లకు పైగా నిధులు తీసుకువచ్చిన ఘనత ప్రేమ్ సాగర్ రావుకు దక్కిందన్నారు.కార్మిక,కర్షక,శ్రామిక సమస్యలను పరిష్కరించడానికి ప్రేమ్ సాగర్ రావు కృషి చేస్తున్నారన్నారు.ప్రేమ్ సాగర్ రావు సారథ్యంలోనే అభివృద్ధి సాధ్యమని వారు అన్నారు.

## ఫారెస్ట్ బీట్ అధికారుల శిక్షణ శిబిరం



**మంచిర్యాల టౌన్, మార్చి 26, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కెమిస్ట్ భవన్ లో మంగళవారం తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ కి చెందిన 34వ బ్యాచ్ ఫారెస్ట్ బీట్ అధికారులకు వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972,తెలంగాణ ఫారెస్ట్ యాక్ట్ 1967 పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా హైదరాబాద్ టైగర్ కన్సర్వేషన్ సొసైటీ & సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ స్టడీస్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ రామిండ్ల తిరుపతి అడ్వకేట్ వ్యవహరించారు. ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహణ లో నటేశ్వర్ అడ్వకేట్, మంచెరియాల్ ఫారెస్ట్ రేంజ్ అధికారి, మరియు ట్రైనీ ఫారెస్ట్ బీట్ అధికారుల ఇన్చార్జ్ ఆఫీసర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఇలాంటి శిక్షణ వల్ల మాకు చట్టాలపై ఉన్న సందేహాలు నివృత్తి అవుతాయని ట్రైనీ ఫారెస్ట్ బీట్ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు.



సూర్య www.suryaa.com



# మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల,మార్చి26, సూర్య మేజర్ న్యూస్ :**

లోకసభ ఎన్నికలలో భాగంగా జిల్లాలో ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ మొదటి దశను పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎన్నికల సందర్భంగా జరుగుతున్న పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల శాసనసభ నియోజకవర్గాలలో జరుగనున్న ఎన్నికల కొరకు పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో 1 వేయి 131 ప్రిసైడింగ్ అధికారులు, 1 వేయి 111 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 2 వేల 187 మంది ఇతర ప్రిసైడింగ్ అధికారులు మొత్తంగా 4 వేల 429 మంది సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని, సిబ్బందికి ఎస్.ఎం.ఎస్.తో పాటు సంబంధిత ఉత్తర్వులను అందించడం జరుగుతుందని, ఉద్యోగులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగులకు కేటాయించిన విధులలో సవరణల కొరకు జిల్లా ఎన్నికల అధికారికి దరఖాస్తు రూపంలో అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య,

**వాంకిడి, మార్చ్ 26,సూర్య మేజర్ న్యూస్,**

మద్యం మత్తులో పురుగుల మందు తాగి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మండలంలోని పూనగూడ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. సోనపూర్ గ్రామ పంచాయతి పరిధిలోని పూనగూడ గ్రామానికి చెందిన మడావి పార్వతి భర్త మడావి చందు రెండేళ్ల క్రితం మృతి చెందాడు. వారికి ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉండగా పెద్ద కొడుకు అయిన మడావి సురేష్ (18) తండ్రి మరణాంతరం వ్యవసాయం చేస్తూ కుటుంబానికి అండగా ఉంటున్నాడు. అయితే గత కొన్ని నెలలుగా మద్యానికి బానిసై ప్రతీ రోజు తాగి ఇంటికి వచ్చేవాడు. సోమవారం హోలీ పండుగ ఉండటంతో మద్యం తాగి ఇంటికి వచ్చి మళ్లీ మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వమని తల్లితో వారించాడు. దీంతో తన దగ్గర డబ్బులు లేవని, కుటుంబానికి ఆసరగా ఉండాల్సిన నువ్వే ఇలా తాగుతూ డబ్బులు ఖర్చు చేస్తే మనం ఎలా బతకాలి అంటు తల్లి మందలించింది. దీంతో ఆవేశానికి గురైన సురేష్ కోపంగా ఇంట్లో నుంచి బయటికి వెళ్లిపోయాడు. తిరిగి ఇంటికి వచ్చి తాను పురుగుల మందు తాగినట్లు తల్లికి తెలపడంతో కుటుంబ సభ్యుల సహాయంతో సురేష్ను ద్వీచక్రవాహనంపై వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడి వైద్యుల సూచనాల మేరకు బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం 6.30 గంటలకు అక్కడే మృతి చెందాడు. మంగళవారం మృతుడి తల్లి పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సాగర్ తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని తరలించడం పై గ్రామస్తుల ఆగ్రహం

**నేరడిగొండ మార్చ్ 26,సూర్య మేజర్ న్యూస్ :** నేరడిగొండ మండలంలోని సావర్గం గ్రామంలో గత 20 సంవత్సరాల నుండి ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని గ్రామస్తులకు తెలియకుండా రోడ్డు సావర్గం గ్రామానికి మార్చారని సావర్గం గ్రామంలో కూడా అంగన్వాడికి వచ్చే పిల్లలు ఉన్నారని తిరిగి సావర్గం గ్రామానికి అంగన్వాడి కేంద్రాన్ని మార్చాలని గ్రామస్తులు అంగన్వాడి సూపర్వైజర్ మంజులకు వినతిపత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో సావర్గం గ్రామస్తులు జాదవ్,భీమ్రావ్స్వామి రమేష్ తదితరులు ఉన్నారు.



# ప్రజల సౌకర్యార్థం పోలింగ్ కేంద్రాల్లో పూర్తి స్థాయి ఏర్పాట్లు

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్



**మంచిర్యాల,మార్చి26, సూర్య మేజర్ న్యూస్ :**


లోకసభ ఎన్నికలలో భాగంగా ప్రజల సౌకర్యార్థం పోలింగ్ కేంద్రాలలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. మంగళవారం జిల్లాలోని 003- బెల్లంపల్లి శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కాసిపేట మండలం దేవాపూర్ గ్రామపంచాయతీలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ కొరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ర్యాంప్ తో పాటు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో భాగంగా ప్రజలను ప్రలోభ పెట్టే



నగదు, మద్యం, కానుకల రవాణా జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, వాహనాల తనిఖీల విషయంలో అధికారులు ఖచ్చితంగా వ్యవహరించాలని తెలిపారు. విధులలో నిర్లక్ష్యం, అలసత్వం వహించినట్లయితే భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి రిజిస్టర్లు, రికార్డులు, పిల్లల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించారు. పిల్లలకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, తక్కువ, అతి తక్కువ ఎదుగుదల గల పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి మామూలు స్థితికి తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రం పరిధిలోని గర్భం దాల్చిన మహిళలు తమ వివరాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, గర్భిణులకు, బాలింతలకు, కిశోర బాలికలకు సకాలంలో పోషకాహారం అందించాలని తెలిపారు. కథల పుస్తకాలు, వర్క్ బుక్స్, ఇతర మార్గాల ద్వారా పిల్లలకు విద్యాభ్యాసం చేయించాలని తెలిపారు. మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని సందర్శించి పాఠకులు, విద్యార్థులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ అభ్యర్థుల కొరకు ఏర్పాటు చేసిన పుస్తకాలు, మెటీరియల్ను పరిశీలించారు. గ్రంథాలయంలో అవసరమైన అన్ని పుస్తకాలు, పత్రికలు, స్టడీ మెటీరియల్ను అందుబాటులో ఉంచాలని గ్రంథ పాలకులను ఆదేశించారు. అనంతరం కాసిపేట గ్రామపంచాయతీలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి గ్రామపంచాయతీ రికార్డులు, పోలింగ్ కేంద్రంలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భోజన్న, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు ఎం. కవిత, ఆర్. సౌందర్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాగులో చుక్క నీరు లేదు

**నేరడిగొండ మార్చ్ 26.సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలో ఒక్క చెరువు కూడా లేకపోవడం దురదృష్టకరం అని గ్రామస్తులు తెలిపారు వేసవికాలం మొదలైన సందర్భంగా ఉన్న ఒక్క మంగళ్ లొద్ది నీటి కుంట ఎండిపోయింది గత మూడు నాలుగు ఏళ్ల క్రితం నుండి సర్వేలకు అంకితమైన చెరువు ఇప్పటివరకు కాకపోవడం దురదృష్టకరమంటున్నారు వందల సంఖ్యలో ఆవులు గేదెలు మేకలు మరియు అడవిలో ఉండే మూగజీవాలు కూడా వాటికి త్రాగడానికి నీరు లేకపోవడంతో ఇబ్బందిగా ఉంది నేరడిగొండ మండల కేంద్రంలోని చెరువులు లేకపోవడం అనేది దురదృష్టకరంగా భావిస్తున్నారు మండల కేంద్రంలో వేసవికాలం వచ్చిందంటే బోరుబావిలు ఎండిపోతున్నాయి అంతేకాకుండా పశువులకు మూగజీవులకు నీటిని తాపడానికి కూడా ఇబ్బందికరంగా మారింది అదే చెరువులు ఉండి ఉంటే బోర్ బావుల్లో నీళ్లు ఎండిపోయి ఉండేవి కావని అంతేకాకుండా పశువులకు మూగజీవులకు పక్షులకు నీటి కొరత ఉండేది కాదని గ్రామస్తులు తెలిపారు ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని ఒక చెరువుని అయిన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రతి ఒక్క ఓటరు స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలి

### - శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రజలు సహకరించాలి

### - బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

**రామకృష్ణాపూర్, మార్చి 26, సూర్య మేజర్ న్యూస్**



రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం సాయంత్రం రాబోయే లోక్ సభ ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకునే విధంగా రామకృష్ణాపూర్ పట్టణంలో పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి మాట్లాడుతూ.. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు ఉత్తర్వుల మేరకు, మంచిర్యాల జిల్లా డిసిపి అశోక్, ఆదేశాల మేరకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు పోలీసు వారి సూచనలు పాటిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ను వినియోగించుకుని పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఉదయం 7 గంటల నుండి మొదలై సాయంత్రం 4 గంటలకు ముగియాల్సి ఉన్న 4 తర్వాత ఓటర్లు క్యూ లైన్ లో ఉండడం వల్ల ఎలక్షన్ సాయంత్రం 7 గంటల వరకు కొనసాగించడం జరిగింది, ఈసారి ఓటర్లు ఎండాకాలం కాబట్టి సమయపాలన పాటించి ఉదయం పూటే అధిక శాతం ఓటు హక్కును వినియోగించుకున్నట్లయితే ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, సర్కిల్ ఎస్సైలు రాజశేఖర్, ఆంజనేయులు, ప్రవీణ్ కుమార్ లతో , పాటు 100 మంది కేంద్ర బలగాలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సేంద్రియ సాగు వరి పంట పరిశీలన

**సోన్, మార్చి 25 సూర్య మేజర్ న్యూస్:**



మండలంలోని న్యూ వెల్మల్ గ్రామంలో సేంద్రియ సాగు వరి పంటను మంగళవారం ఏ ఈ ఓ అంబాజీ పరిశీలించారు. రైతులకు సేంద్రీయ ఎరువుల వాడకం వలన లాభాల గూర్చి న్యూ వెల్మాల్ గ్రామ రైతులకు పలు సూచనలు చేశారు. మొక్కకు కావలసిన స్థూల, సూక్ష్మ పోషక పదార్థాలైన నత్రజని, భాస్వరం, పొటాష్, కాల్షియం, మెగ్నీషియం, గంధకం, ఇనుము, జింకు, రాగి మొదలగు మూలకాలను సరఫరా చేస్తుందని సూచించారు. నేల భౌతిక స్థితి గతులను మెరుగు పరుస్తుందని, భూసారం, నేల ఉత్పాదక శక్తి మెరుగవుతాయి. రసాయనిక ఎరువుల వాడకం తగ్గుతుంది. సేంద్రీయ ఎరువుల నుంచి నత్రజని మెల్లగా విడుదల అవడం వలన నత్రజని నష్టం తక్కువగా ఉంటుందని అవగాహన కల్పించారు. ఉప్పునేలలు, చౌడునేలలో లవణ, క్షార గుణాలు తగ్గించి పంటల దిగుబడులను పెంచడంలో దోహద పడుతుంది. భూమిలోని వ్యాధికారక సూక్ష్మ జీవులను నశింపచేసి మొక్కలకు రక్షణ కల్పిస్తాయి. మొక్కలలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుందని తెలిపారు. ఈ కార్య క్రమం లో రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యం - కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్

**ఖానాపూర్ రూరల్. మార్చి 26,సూర్య మేజర్ న్యూస్**



కాంగ్రెస్ పార్టీతోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చేర్మెన్ బాణావత్ గోవింద్ నాయక్ అన్నారు. పేదవాడి ఇంటి నిర్మాణానికి ఇసుక ఆర్థిక భారన్ని తగ్గిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్‌కు ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో అయన మాట్లాడారు. ప్రజలకు మేలు జరిగే విషయం అన్నారు. పేదవాడి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అడుగులు వేసే సమయం అన్నారు. సియం ఏనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీనీ భారీ మెజార్టీతో గెలిపించాలాన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 24వ వార్షిక బ్రహ్మోత్సవాలు

**రామకృష్ణాపూర్, మార్చి 26, సూర్య మేజర్ న్యూస్**



క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణపూర్ పట్టణంలో గల శ్రీశ్రీశ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో 24వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించే అర్చకులు సముద్రాల కరుణాకర్ ఆచార్యులు మాట్లాడుతూ స్వామివారికి బ్రహ్మోత్సవాలలో భాగంగా బలిహరణ, విష్ణు సహస్రనామ పారాయణం, నిచ్చ హోమములు, పల్లకి సేవ ఆరగింపు కార్యక్రమాలు నిర్వహించమని తెలిపారు. అనంతరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తిరువరంగం భరత్ కుమార్ ఆచార్యులు, అలహరి కిరణ్ కుమార్ ఆచార్యులు, సముద్రాల కరుణాకరాచార్యులు, పరావాస్తు నరేష్ కుమార్ ఆచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ తొలి వారంలో దాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

### - కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ మార్చి 26, సూర్య మేజర్ న్యూస్**



యాసంగి -2024 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుండి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు, ఎండాకాలం నేపథ్యంలో త్రాగునీటి సౌకర్యాలపై జిల్లా కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, యాసంగి సీజన్ కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లను పూర్తిచేయాలని సూచించారు. కేంద్రాలలో ప్యాడి క్లీనర్, టార్పలిన్స్, గన్నిస్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కస్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. రైతులు ఎవరు ధాన్యం అమ్మకానికి దళారులను ఆశ్రయించకుండా చూడాలన్నారు. ఎండాకాలం నేపథ్యంలో తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని, తేమ శాతానికి సంబంధించిన వివరాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో 203 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ తొలి వారంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కొనుగోలుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, వరి ధాన్యం అక్రమ రవాణా జరగకుండా స్వర్ణ, బెల్ తరోడ, బిద్రెల్లి లలో అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు. అనంతరం ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీ.ఎస్ అధికారులను ఆదేశించారు. పనిచేయని చేతి పంపులు, బోర్వెల్స్ లను వెంటనే మరమ్మత్తులు చేయించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అవసరమైన ప్రదేశాలలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని సూచించారు. ప్రజలకు నీటి సమస్యలు ఏర్పడకుండా తక్షణ చర్యలకు భగీరథ, గ్రామపంచాయతీ అధికారులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించాలని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీ.పీ.వో శ్రీనివాస్, అర్.డబ్ల్యూ.ఎస్ డీ.ఈ సందీప్, జిల్లా పౌరసరరాలశాఖ అధికారి నందిత, డీ.ఎం శ్రీకళ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు బాలింతలకు రోగులకు సాయి భోజన్

**బెల్లంపల్లి టౌన్, మార్చి26, సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు గుప్త దాత మరియు దెబ్బటి వనిత-సత్యనారాయణ, నీటి దాత కాడపాక మహేందర్, హర్యానా జిలేబి మనోహర్ చౌదరి గర్భిణులకు బాలింతలకు, రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, చౌదరి కాలంలో సహకారంతో గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని




వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దా అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ గార్లు తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కే రాజేశ్వరి, దుర్గం మారుతి, సేవకులు కె త్రయాక్షర్ ఎస్.కె షాహిన్, డి తిరుపతి, ఎండి యూసఫ్ , డాక్టర్ లు ఆసుపత్రి సిబ్బంది, మీడియా సిబ్బంది, దాతలు ,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

## సిహెచ్పి కార్మికులను అభినందించిన ఏరియా జిఎం ఏ. మనోహర్

**రామకృష్ణాపూర్, మార్చి 26, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా ఆర్కె పి లోని సిహెచ్ పి నీ మంగళవారం సందర్శించిన మందమర్రి జిఎం మనోహర్ 2023 నుండి 2024 ఈ సంవత్సరానికి ఇచ్చిన 22.3 లక్షల టన్నుల బొగ్గు రవాణాకు



బదులుగా మార్చి 26 మంగళవారం వరకు అదనంగా ఏడు లక్షల టన్నుల బొగ్గు అధికంగా రవాణా చేసినందుకు జిఎం మనోహర్, ఏజీఎం నాగరాజు సిహెచ్పి కార్మికులను అభినందించినారు, మిగిలిన ఈ వారం రోజులు ఇదే విధంగా కష్టపడి సేఫ్టీ తో రవాణా చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సిహెచ్పి ఎస్ఈ చంద్రమౌళి, సూపర్వైజర్స్ టెక్నీషియన్స్ కార్మికులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయాలి

### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



**ఆసిఫాబాద్ ప్రతినిధి 26 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

రైతుల వద్ద నుండి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా వారి ధాన్యాన్ని ఆఖరికి ఇంతవరకు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోలు, త్రాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.వరి ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల సౌకర్యార్థం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని, వేసవి అయినందున నీడ, త్రాగునీరు ఇతర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.ప్రజలకు ఎలాంటి నీటి ఎద్దడి సమస్య లేకుండా త్రాగునీటి సరఫరాకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి,దాసరి వేణు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావు,పౌరసరఫరాల శాఖ అధికారులు తారామణి,నర్సింగరావులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో పౌరసరఫరాల శాఖ,ఐ.కె.పి. ఆధ్వర్యంలో 37 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నీడ కొరకు షామియానా, త్రాగునీరు సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన టార్పాలిన్లను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ, వ్యవసాయ విస్తరణ అధికారులతో పర్యవేక్షించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ధాన్యం తూకం జరిగిన వెంటనే మిల్లులకు తరలించే విధంగా చర్యలు చేపడుతున్నామని, గన్ని సంచుల ఏర్పాటుతో పాటు సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.వేసవిలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించడం జరిగిందని,జిల్లాలోని 2 మున్సిపాలిటీలు,334 గ్రామపంచాయతీలలో త్రాగునీటి సరఫరాకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాపంచాయతీ అధికారిభిక్షపతి గౌడ్,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలు ఎన్నికల యాప్ లను వినియోగించుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 26 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం నిర్వహించే ఎన్నికల యాప్ లను రాజకీయ పార్టీలు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణ కొరకు రూపొందించిన ప్రత్యేక ఎన్నికల యాప్ లు సువిధ, సి -విజిల్, 1950 లను ఉపయోగించుకోవాలని, ఎన్నికల నిర్వహణలో అభ్యంతరాలు, నిబంధనలకు ఉల్లంఘనపై ఫిర్యాదులు, ఇతర ఎన్నికల సంబంధిత సమస్యలపై యాప్ లలో, కంట్రోల్ రూమ్ లో సంప్రదించవచ్చని తెలిపారు. ప్రచార సంబంధిత అనుమతుల జారీ కొరకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీలలో సంప్రదించవచ్చని, ప్రింట్ మీడియాలో పెయిడ్ న్యూస్ వార్తల పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ నం.08733-279033 ఏర్పాటు చేయడం జరిగిందని, ఫిర్యాదులు, సమస్యలు, వివరాల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాకు సంబంధించి త్వరలో ప్రచార సంబంధిత అంశాల రేట్ చార్ట్ రూపొందించడం జరుగుతుందని, జిల్లాకు త్వరలో వ్యయ పరిశీలకులు, సాధారణ పరిశీలకులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఏప్రిల్ 3వ తేదీన ఉదయం 11 గంటలకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్ ఉంటుందని తెలిపారు. జిల్లాలో అంతర్ రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన కెరమెరి మండలంలోని 12 గ్రామాలలో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ విషయమై విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా ప్రజలలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. నూతన ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 1, 2024 తేదీ ప్రామాణికంగా ఏప్రిల్ 15వ తేదీ వరకు ఫారం 6 ద్వారా నూతన ఓటరు నమోదు, మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఫారం 6 ద్వారా 3 వేల 659 దరఖాస్తులు, ఫారం 8 (చిరునామా మార్పు) ద్వారా 359 దరఖాస్తులు, ఫారం 7 ద్వారా 2 వేల 371 దరఖాస్తులు, ఫారం 8 (సవరణలు) ద్వారా 2 వేల 281 దరఖాస్తులు రావడం జరిగిందని, నిర్ణీత గడువులోగా పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మే 13వ తేదీన జిల్లాలో పూర్తి స్థాయిలో పోలింగ్ జరిగేలా అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. నామినేషన్లు, ప్రచారం ఇతరత్రా ఎన్నికల సంబంధిత విషయాలలో రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ దేశ్ పాండే, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మధుకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి పలు గ్రామాల్లో పర్యటన

**జైనూర్ మార్చ్ 26 సూర్య మేజర్ న్యూస్**

బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి ఆత్రం సక్కు మంగళవారం పలు గ్రామాల్లో పర్యటించారు.కొత్తపెల్లి హెచ్ దీక్షా భూమి లో దీక్షాగురు ప్రెంసింగ్ మహారాజ్ ఆశీస్సులు తీసుకున్నారు.ఎంపి అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత ఆయన మండలానికి మొదటి సారి రావడంతో మాన్కాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులతో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ముందుగా ఆయనకు నాయకులు శాలువాతో సన్మానించారు. జామడ గ్రామ పంచాయతీ లో సార్మెడి దుర్గు పటేల్, జైవంత్ మహారాజ్ ను ఎంపి అభ్యర్థి ఆత్రం సక్కు శాలువాతో సన్మానం చేశారు.కార్యక్రమంలో మాన్కాపూర్ గ్రామ పటేల్ మెస్రం రూపదేవ్, ఐటిడిఎ డైరెక్టర్ మడావి మాన్కు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోడసం నాగోరావ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మెస్రం హన్మంతరావ్ మండల మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షుడు ఉర్వేత రూపదేవ్.నాయకులు సయ్యద్ కాశీం, ఫెరోజ్,శివాజీ,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు అడ శ్రీరాం, మడావి కైలేశ్వరి సాగర్, జాదవ్ ఝిజా బాయి ప్రేమ్, కనక సేవంత ప్రభాకర్,ముక్తా రూపదేవ్, మాజీ ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరం గాలికుంట వ్యాధి సోకకుండా టీకాలు

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

అంకతపల్లి గ్రామంలో. మంగళవారం. పశువైద్య శిబిరం. నిర్వహించి.గాలికుంటా వ్యాధి సోకకుండా టీకాలు, వేయించారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుపతమ్మ,అనిల్, శ్రీనివాస్ , రాజన్న, సుధాకర్, బిమయ్య, సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

## న్నికల విధులు పగడ్బందిగా నిర్వహించాలి

### బీఎల్వో అందుబాటులో ఉండాలి..తహసీల్దార్ రాఘవేంద్ర రావు

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల విధులను పగడ్బందిగా నిర్వహించాలని, బీఎల్వోలు అందుబాటులో ఉండాలని తహసీల్దార్ రాఘవేంద్ర రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ మీటింగ్ హాల్ లో మండల స్థాయి ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే ప్రచురించిన వోటర్ లిస్టులను క్షుణ్ణంగా పరిశీలించి ఎవరివైనా పేర్లు నమోదు కాకుండా ఉంటే వెంటనే నమోదు చేయాలన్నారు. ఎన్నికల రోజున ఓటర్లకు నీడ కొరకు టెంట్ వేయాలన్నారు. ఓటర్లకు మంచి నీటి సదుపాయం కల్పించాలని, ప్రతి పోలింగ్ బూతు వద్ద మెడికల్ టీమ్ ఉండాలన్నారు. బీఎల్వోలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహకరించలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మంచి నీటి వసతి, నీడ కొరకు టెంట్లను స్థానిక గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయాలన్నారు. బీఎల్వోలు పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి బూత్ వద్ద కావలసిన సామానులు అన్ని అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సరోజ, హాజీపూర్ ఎంపిడిఓ మధుసూదన్, ఇరిగేషన్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ చైతన్య, శ్రీ మనిక్ రావు, ఏఈ గౌతం, మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజ శేఖర్, రామ్ మోహన్, అతీష్ కుమార్, సూపర్వైజర్లు సమ్మక్క, నవీత్, జీవన్ రెడ్డి, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీగా బీజేపీనే గెలిపించండి .. పట్టణంలో ఎన్నికల ప్రచారం

**లక్షెటిపేట,సూర్య మేజర్ న్యూస్**



పెద్దపల్లి ఎంపీగా బీజేపీ నుండి పోటీ చేస్తున్న తనను గెలిపించాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బస్ స్టాండ్ నుండి ఉత్కూర్ చౌరస్తా వరకు ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయం బీజేపీ ఒక్కటేనన్నారు. కేంద్రంలో మూడోసారి వచ్చేది నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని, దేశ ప్రజలు మోదీని మరొకసారి ప్రధాన మంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ లో కూడా బీజేపీ అభ్యర్థిని గెలిపించి పార్లమెంట్ కు పంపాలని కోరారు. కార్యక్రమంలో.బీజేపీ జిల్లా అధ్యక్షులు వేరబెల్లి రఘునాథ్, పట్టణ అధ్యక్షులు. హరిగోపాల్, జగన్మోహన్ . బొప్పు కిషన్. కోమాకుల రవీందర్ . మోటపలుకుల సతీష్. తదితరులు పాల్గొన్నారు.

## రెండు చెక్ పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

**ఆదిలాబాదు,మార్చి26,సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఏర్పాటు చేయబడిన అంతరాష్ట్ర మహారాష్ట్ర బోర్డర్ తో ఏర్పాటు చేయబడిన ఆరు చెక్పోస్ట్లలోని ఒకటైన తలమడుగు మండలం లక్ష్మీపూర్ చెక్ పోస్ట్ను జిల్లా ఎస్పీ గౌష్ ఆలం మంగళవారం సాయంత్రం తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా మహారాష్ట్రలో ఉన్న పిప్పల్ గావ్ పాతా చెక్పోస్ట్ ను పరిశీలించి, వాహనాల ను తనిఖీ చేయడం జరిగింది. ఆదిలాబాద్ జిల్లా లోనికి అక్రమంగా మద్యం, డబ్బు, గంజాయి, మాదకద్రవ్యాలు, ఎన్నికలలో ప్రభావితం చేసే బహుమతులను, రవాణా కాకుండా చెక్పోస్ట్లను నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. 24 గంటలు చెక్పోస్టుల నందు తనిఖీ నిర్వహించాలని తనకి నిర్వహిస్తున్న సమయంలో వీడియోగ్రఫీ తప్పనిసరి అని సూచించారు. రెవెన్యూ, ఎక్సైజ్ ఫారెస్ట్, సిబ్బంది సమన్వయంతో పోలీసు సిబ్బంది విధులు నిర్వహించారు సూచించారు. తలమడుగు మండలంలోనికి రోడ్డు, రైలు మార్గం గుండా అక్రమంగా మద్యం ప్రవేశించకుండా రైల్వే స్టేషన్లో నందు కూడా నిఘాను ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలను నిర్వహించాలని సూచించారు. అలాగే తలమడుగు పోలీస్ స్టేషన్ను సందర్శించి సిబ్బంది విధులను పరిశీలించారు. చెక్ పోస్ట్ ల నందు పూర్తి అప్రమత్తతతో ప్రజలను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ కె ఫనిధర్, ఎస్సై ధన శ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.